తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
02-05-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 254 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
JB జయభేరి



## నాకు రా జ్యాంగమే ధర్మగ్రంథం

- నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను
- దళితు లు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లకు అండగా ఉంటా.
- మతపరమైన ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు
- కాంగ్రెస్ వస్తే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది
- అల్లాదుర్గం లో బిజెపి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ

...మిగతాది 2 లో





2 లో

# మోడీ, షా నాపై పగబట్టారు

ప్రధాని మోదీ , అమిత్ షా తనపై పగబట్టి ఢిల్లీలో కేసు పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కుట్రలను బయట పెడతానంటూ సంచలన ప్రకటన చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జన జాతర సభలో ఆయన మాట్లాడారు. గుజరాత్ నుంచి తెలంగాణ గడ్డ మీదకి వచ్చి ఇక్కడి ముఖ్యమంత్రిని బెదిరింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ బెదిరించి భయపెట్టిన నిజాం, రాజాకార్లను ఇక్కడి ప్రజలు తరిమికొట్టారని తెలిపారు.

## మాడు పగిలే ఎండలు


హైదరాబాద్, మే 1

మే నెల వచ్చేసింది. మాడు పగిలిపోతోంది.. బయటికెళ్తే ఎండ, వేడి మూమూలుగా లేవు..! అప్పుడే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండల ధాటికి ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. వడగాలులు, ఉక్కపోత శారెత్తిస్తున్నాయ్. పలుచోట్ల 45 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాయలసీమ, ఉత్తర తెలంగాణలో ఎండ తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరింది. అయితే మరో 4 రోజులపాటు ఎండలు మరింత పెరగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

...మిగతాది 2 లో

## అక్రమ నిర్మాణాలకు నిలువెత్తు నిదర్శనం

4 లో




# పట్టుకోసం కాంగ్రెస్..
# గుర్తింపు కోసం.. బీఆర్ఎస్

జయభేరి, ఖమ్మం, మే 1:

ఖమ్మంలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు ధీమాతో ఉన్నారు. ఖమ్మం ఖిల్లాపై జెండా ఎగుర వేయాలని మూడు పార్టీలు పోటీ పడుతున్నాయి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో త్రిముఖ పోటీ అనివార్యమైంది. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నడుమ పోటాపోటీ పోరు సాగనుంది. మూడు పార్టీల అభ్యర్థులు నియోజకవర్గాన్ని చుట్టేస్తూ ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా ఖమ్మం సీటును దక్కించుకోవాలని ఎత్తులు వేస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ సీటుని తిరిగి కైవసం చేసుకోవాలని ఆరాటపడుతుండగా బీజేపీ ఈసారి ఖమ్మంలో పట్టు సాధించాలని పాకులాడుతోంది.రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటం ఖమ్మంలో ఎంపీ సీటును గెలుచుకునేందుకు కాంగ్రెస్ కు కలిసి వచ్చే అంశంగా మారుతుంది. అలాగే అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి వరంగల్ కి చెందిన మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి కుమారుడు కావడంతో పాటు అంగ, అర్థ బలం రెండూ కలిగి ఉన్నారు. దీంతో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో తొమ్మిది నియోజకవర్గాలను కాంగ్రెస్, సీపీఐ కూటమి గెలుచుకుంది. కాగా భద్రాచలంలో గెలిచిన ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం ఇటీవల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలైన ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, మధిర, అశ్వారావుపేటల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ పాతిక వేల పైచిలుకు భారీ మెజారిటీతోనే గెలవడం తాజాగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి కలిసి వచ్చే అంశంగా మారింది. అంతేకాకుండా ఎంపీ సీటు కోసం పార్టీలో జరిగిన అంతర్గత పోరులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టు పట్టి మరీ స్వయానా తన వియ్యంకుడైన రామసహాయం రఘురామ్ రెడ్డికి టిక్కెట్ ఇప్పించుకున్నారు. పొంగులేటి గత ఎన్నికల్లో కేసీఆర్ తో సవాల్ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యేలను గెలిపించుకుని పంతం నెగ్గించుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపు బాధ్యతను పొంగులేటి తన భుజస్కంధాల పై వేసుకోవడం అభ్యర్థికి మరింత అండగా మారింది. కాగా రాష్ట్ర కేబినెట్ లో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం గెలుపునకు దోహదపడే అంశాలుగా కనిపిస్తున్నాయి.

...మిగతాది 2 లో

## చేవెళ్లలో సినీ సాహితికి గ్లాసు...



జయభేరి, హైదరాబాద్, మే 1 :

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. భానుడు భగ భగ మండుతున్నప్పటికీ, అభ్యర్థులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఊరూ వాడా తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మోడీ, షా నాపై పగబట్టారు

'బలహీన వర్గాలకు దక్కాల్సిన నిధులు, అవకాశాలు రాలేదు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించాను. దీనిపై మోదీ, అమిత్ షా ఢిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. ఢిల్లీ పోలీసులతోనే భయపెట్టాలని చూస్తున్నారు. ఈ కేసులకు రేవంత్ భయపడడు. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలు ఉన్నారు.
మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు. శపించారు. 5 రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లైనా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఎన్నో ఆటు పోట్లు చూశాను. గుజరాత్ నుంచి వచ్చి ఇక్కడ పెత్తనం చేద్దామనుకుంటున్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న పోటీ. ప్రెస్ మీట్ పెట్టి ఈ కుట్రలను బయటపెడతాను. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తుందో వివరిస్తా. రాష్ట్రపతి ప్రసంగంలోనే రాజ్యాంగం మార్పు అంశాన్ని చేర్చారు. దీనికి సంబంధించి అన్ని వివరాలు వెల్లడిస్తాను.' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా.? గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా.? ప్రధాని మోదీ భయపెడితే భయపడడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు.' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల అండతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పుడు జరుగుతున్న లోక్ సభ ఎన్నికలు గతం కంటే చాలా భిన్నమని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో బీజేపీ గెలవాలని చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని చూస్తోందని మండిపడ్డారు. రిజర్వేషన్లకు సంబంధించి అమిత్ షా వీడియోను సర్క్యులేట్ చేశారన్న అభియోగంపై ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ గాంధీభవన్కు వచ్చి పీసీసీ చీఫ్ హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ పీసీసీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో వీడియో షేర్ చేసినందున విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఒకటో తేదీన రావాలని అందులో పేర్కొన్నారు. అయితే రేవంత్ రెడ్డి విచారణకు ఢిల్లీకి వెళ్లలేదు. ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం పంపించారు. ఈ నోటీసుపై వివరణ ఇచ్చేందుకు నాలుగు వారాల సమయం కావాలని కాంగ్రెస్ లీగల్ సెల్ లేఖలో కోరింది. సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి లోకసభ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్గా కొనసాగుతున్నారని.. ఎన్నికల ప్రచారంలో చాలా బిజీగా ఉండడంతో విచారణకు రాలేమని సమాధానం పంపారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ ఖాతాను నిర్వహించడం లేదని స్పష్టం చేశారు.

## మాడు పగిలే ఎండలు

చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతోపాటు.. తీవ్ర వడగాలులు వీచే అవకాశముంది. తెలంగాణలో మరో నాలుగు రోజులపాటు వడగాలులు తప్పవని, ఎండల తీవ్రత కూడా పెరిగే అవకాశముందని పేర్కొంది. హైదరాబాద్లో పెరిగిన ఎండతీవ్రత నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్లో సైతం ఎండలు మండుతున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే.. ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, SPSR నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. అటు కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, బాపట్ల జిల్లాల్లో 44 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయి.తెలంగాణ, ఏపీ అనే కాదు.. దేశంలోని చాలా ప్రాంతాలు నిప్పుల కొలిమిలా మారిపోయాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 45డిగ్రీల మార్కును దాటి.. ఎక్కువగా నమోదవుతున్నాయి. గత ఏడాది నమోదైన రికార్డులను బద్దలు కొడుతూ వేసవిలో దేశం భగభగ మండిపోతోంది. ఈ వేడి వాతావరణానికి కారణం కాలుష్యం, తత్ఫలితంగా జరుగుతున్న వాతావరణ మార్పులు అని నిపుణులంతా చెప్పే సమాధానం..
సమ్మర్ హీట్.. ఎలక్షన్ హీట్.. మొత్తంగా.. ఆంధ్రా, తెలంగాణల్లో సమ్మర్ హీట్.. ఎలక్షన్ హీట్.. రెండూ ఓ రేంజ్లో ఉన్నాయ్.. ఇటు చూస్తే ఎలక్షన్లు.. ఇంట్లో కూర్చుంటే ఓట్లు పడవ్.. అటు చూస్తే మండే ఎండలు.. బయటికెళ్తే మంటెక్కిపోతోంది.. ఈ పరిస్థితుల్లో అభ్యర్థులు, కార్యకర్తలు, బహిరంగసభలకు వచ్చే జనాలు ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

## చేవెళ్లలో సినీ సాహితికి గ్లాసు...

పనిలో పడ్డారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ పలువురు సినీ తారలు ఎన్నికల బరిలో నిలిచారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ, నటి రోజా ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. ఈ ముగ్గురు అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీకి దిగారు. ఇక తెలంగాణలోనూ ఓ సినీ నటి లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె మరెరో కాదు నటి సాహితీ దాసరి. 'మా ఊరి పొలిమెర', 'పొలిమెర 2' సినిమాల్లో కీలక పాత్ర పోషించింది సాహితీ దాసరి. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. ఆమె నామినేషన్ ను ఎన్నికల అధికారులు యాక్సెప్ట్ చేశారు. 29 ఏండ్ల సాహితీకి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. తనకు ఈసీ గాజు గ్లాస్ కేటాయించినట్లు వెల్లడించింది. అందరూ తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసింది. అయితే, గాజు గ్లాస్ సింబల్ ను చూసి చాలా మంది కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె జనసేన నుంచి బరిలోకి దిగుతున్నారా? అని అపోహపడుతున్నారు. అయితే, తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగానే బరిలోకి దిగినట్లు తెలిపింది సాహితీ. ఈ గాజు గ్లాస్ గుర్తు ఆమెకు కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనసేన కార్యకర్తలు కూడా తనకు ఓటు వేసే ఛాన్స్ ఉందంటున్నారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి రంజిత్ రెడ్డి బరిలోకి దిగారు. బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పోటీకి దిగారు. వీరితో సాహితీ దాసరి పోటీ పడటం విశేషం. అత్యంత బలమైన అభ్యర్థుల మధ్య ఆమెకు ఎన్ని ఓట్లు పడే అవకాశం ఉంది? అనేది ఆసక్తికరంగా మారిందితొలుత షార్ట్ ఫిలిమ్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నది సాహితీ దాసరి. అనంతరం ప్రదీప్ 'పెళ్లి చూపులు' షోతో బాగా క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమా పరిశ్రమలోకి అడుగు పెట్టింది. 'మా ఊరి పొలిమేర', 'పొలిమేర 2', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్', 'సర్కారు నౌకరి', 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' సినిమాల్లో నటించింది. ప్రస్తుతం 'కంచు కనకమాలక్ష్మి' సహా పలు సినిమాల్లో నటిస్తోంది.

## పట్టుకోసం కాంగ్రెస్..

అధికారం కోల్పోయి రోజు రోజుకూ పలుచన పడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఖమ్మం స్థానం సిట్టింగ్ సీటు కావడంతో కొత్తవి కాకపోయినా కనీసం సిట్టింగ్ సీట్లను అయినా కాపాడుకోవాలన్న తలంపుతో బీఆర్ఎస్ పార్టీ కుస్తీ పడుతుంది. ఈ క్రమంలో ఖమ్మం స్థానాన్ని మళ్లీ దక్కించుకోవాలన్న అధినేత ఆదేశాల మేరకు స్థానిక గులాబీ నేతలు పడరాని పాట్లు పడుతున్నారు. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే స్థానాన్ని కూడా బీఆర్ఎస్ దక్కించుకోలేకపోయింది. దీంతో ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు ఒక్క ఎమ్మెల్యే బలం కూడా లేకపోవడం గులాబీ పార్టీ బలహీనతను స్పష్టం చేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం నుంచి మంత్రిగా పని చేసిన పువ్వాడ అజయ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయి ప్రజా మద్దతు కోల్పోవడం కూడా అభ్యర్థి నామాకి ఇబ్బందికర పరిస్థితిని తెచ్చిపెట్టాయి. అలాగే క్షేత్ర స్థాయిలో పార్టీకి అండగా ఉంటున్న జిల్లాలోని స్థానిక ప్రజా ప్రతినిధులైన జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి వరుస కడుతున్న పరిస్థితి ఎంపీ అభ్యర్థి బలాన్ని రోజు రోజుకూ నిర్వీర్యం చేస్తున్నాయి. దీంతో బీఆర్ఎస్ కు ఖమ్మం సిట్టింగ్ స్థానంలోనూ ఎదురీత తప్పనట్లే కనిపిస్తోంది.ఇప్పటి దాకా జిల్లాలో ఒక్క సర్పంచ్ స్థానాన్ని కూడా కైవసం చేసుకోని బీజేపీ ఏకంగా ఈసారి ఖమ్మంలో కాషాయ జెండా ఎగరేస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తోంది. బలమైన కేడర్, జిల్లాలో స్థానికంగా పార్టీ నిర్మాణం లేకపోయినా ఖమ్మం ఖిల్లా పై తమ జెండా ఎగరేస్తామని ఆ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు (గట్టిగా చెబుతున్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సారథ్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని తాండ్ర తన ప్రచార పర్వాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. మొత్తంమీద ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 45 మంది అభ్యర్థులు బరిలో నిలవగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నడుమే త్రిముఖ పోటీ స్పష్టంగా కనిపిస్తోంది.

# నాకు రాజ్యాంగమే ధర్మగ్రంథం

- నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను
- దళితు లు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లకు అండగా ఉంటా.
- మతపరమైన ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు
- కాంగ్రెస్ వస్తే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది
- అల్లాదుర్గం లో బిజెపి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ



**జయభేరి, మెదక్ మే 1**

'నాకు రా జ్యాంగమే ధర్మగ్రంథం. నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను. దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లకు అండగా ఉంటా. మతపరమైన ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు. కానీ కాంగ్రెస్ వస్తే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంద'ని ప్రధాని మోడీ అన్నారు. లోక్సభ ఎన్నికల ప్రచా రంలో భాగంగా మెదక్ జిల్లాలోని జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో గల అల్లాదుర్గం లో బిజెపి భారీ బహిరంగ సభను నిర్వహిం చింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాం గ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ముదిరాజ్, లింగాయత్లకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ముస్లింలకు రిజర్వేషన్ల ద్వారా రాజ్యాంగ వ్యతిరేక మతపర రిజర్వేషన్లకు పూనుకుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బంజారా సమాజాన్ని కూడా మోసం చేశాయన్నారు. లింగాయత్ల రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకమని ఆరోపించారు.2004లో కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఎపిలో రికార్డ్ స్థాయి ఎంపి సీట్లు వచ్చాయని, అయినా దళితులు, ఒబిసిలకు అన్యాయం చేసిందన్నారు. రాజ్యాంగం అంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం లేదన్నారు. అంబేద్కర్ విషయంలోనూ అవమానకరంగా వ్యవహరిం చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రాజ్యాంగానికి వ్యతిరేకమే అన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ రాజ్యాంగాన్ని పలుమార్లు అవమానించారన్నారు. ఎమర్జెన్సీ విధించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని దుయ్యబట్టారు. నాడు ప్రధాని మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన ఆర్డినెన్సు యువరాజు మీడియా ముందే చించివేయడం ద్వారా ప్రధానిని, రాజ్యాంగాన్ని అవమానించా రన్నారు. బిసి, ఎస్సి, ఎస్టిల హక్కులను కాలరాస్తూ మతపరమైన రిజర్వేషన్లను పెట్టి రాజకీయాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ రాజకీయ అవసరాల కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుందని ఆరోపించారు. రాజీవ్ గాంధీ హయాంలో స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. రాజ్యాంగాన్ని తాను పవిత్ర గ్రంథంలా భావిస్తానని ప్రధాని అన్నారు. తాను మొదటిసారి ప్రధానిగా అయినప్పుడు పార్లమెంట్ భవనం ముందు మోకరిల్లానని గుర్తు చేసుకున్నారు .2019లో రెండోసారి ప్రధాని అయ్యాక రాజ్యాంగ పవిత్ర గ్రంథాన్ని సెంట్రల్ హాలులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని ఏనుకు అంబారీపై ఊరేగించానని, ఆ ఊరేగింపుతో తాను నడిచానన్నారు. తాను తొలి రోజు నుంచీ రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నానన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చిన ఒకే ఒక్క ప్రధాన మంత్రిని తానేనన్నారు. రాజ్యాంగం అంటే తనకు మహాభారతం, రామాయణం, బైబిల్, ఖురాన్ వంటి పవిత్ర గ్రంథమన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎస్సి, ఎస్టి, బిసిలకు అన్యాయం చేసే మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని పునరుద్ఘాటించారు. రాజ్యాంగంపై తన చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరన్నారు. 'తెలంగాణ నుంచి ప్రకటిస్తున్నాను నేను మూడోసారి ప్రధాని అయ్యాక 75 ఏళ్ల రాజ్యాంగం సందర్భంగా అంగరంగ వైభవంగా ప్రతి పల్లెలో, ప్రతి పట్టణంలో రిపబ్లిక్ డేను నిర్వహిస్తాం' అన్నారు. ఈ దేశాన్ని పాలించే హక్కు తమకు ఉందని కొందరు రాజవంశీకులు భావిస్తున్నారని చురక అంటించారు. ఎస్సి వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.
'భారత్ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టివేసింది' తెలంగాణలో కాంగ్రెస్ డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచసూత్రాలతో పాలన చేస్తుందని వెల్లడించారు. పదేళ్లలో దేశమెంత అభివృద్ధి చెందిందో అంతా చూశారన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో ఉందో అందరూ చూశారన్నారు. ప్రపంచమంతా అభివృద్ధి చెందుతుంటే భారత్ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టి వేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నచోట పంచ సూత్రాలతో పాలన చేస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ పంచ సూత్రాలు అంటే అవినీతి, అబద్ధాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, మాఫియా, కుటుంబ రాజకీయాలు అని ఎద్దేవా చేశారు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావాలని కాంగ్రెస్ చూస్తోందని విమర్శించారు. ఈ పంచసూత్రాల పాలన ప్రజలకు అర్థమైందని వారి మాయలో ప్రజలు పడొద్దని హెచ్చరించారు. ఓటమి నైరాశ్యంలో కాంగ్రెస్ నేతలు దిగజారు తున్నారని విమర్శలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఫేక్ వీడియో సృష్టించారన్నారు. ఆ ఫేక్ వీడియోలను విడుదల చేసేవారిని వదిలి పెట్టమని హెచ్చరించారు. విపక్ష కాంగ్రెస్కు ఈసారి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని, చరిత్రలో ఎన్నడూ రానంత తక్కువ సీట్లు కాంగ్రెస్కు వస్తాయని జోస్యం చెప్పారు. 'రైతులను భగవత్ స్వరూపాలుగా బిజెపి చూస్తుంది. 100 రోజుల్లో రుణమాఫీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీను కాంగ్రెస్ నెరవేర్చలేదు. బిఆర్ఎస్ పాలనలో ఓటుకు నోటు కేసును తొక్కిపెట్టింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ వేర్వేరు కాదు. బిజెపి వల్లే మహిళలకు రక్షణ. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే ప్రజల సంపదకు రక్షణ ఉంటుంద'ని మోడీ అన్నారు. 'అయోధ్యలో రామమందిర నిర్మాణం 500 ఏళ్ల భారతీయుల స్వప్నం. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం మోడీ వల్ల కాదు, మీ ఓటు వల్లే సాధ్యం అయింది. ప్రభుత్వం పటిష్టంగా ఉంటే కొత్త చరిత్రను ఎలా సృష్టిస్తామో మీరు చూశారు. హైదరాబాద్లో పండుగలు జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలు ఉన్నాయి. ఓ వర్గం ఓట్ల కోసమే హైదరాబాద్లో పండుగలపై ఆంక్షలు విధించారు. మీరు వేసే ఒక్కొక్క ఓటు మీ కలలు సాకారం కోసం వినియోగిస్తా'నని మోడీ అన్నారు.
'ట్రిపుల్ ఆర్ టాలీవుడ్ తీస్తే తెలంగాణలో డబుల్ ఆర్ నడుస్తుంది' తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్ నడుస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తే మీపై వారసత్వం పన్ను వేయబోతున్నారని తెలిపారు. తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్ అంటే ఇప్పటికే మీకు అర్థమయి ఉంటు దన్నారు. డబుల్ ఆర్ ట్యాక్సు వ్యాపారవేత్తలు కట్టాల్సి వస్తుందన్నారు. డబుల్ ఆర్ ట్యాక్సుకు షాక్ ఇవ్వకపోతే తెలంగాణలో రానున్న ఐదే ళ్లలో మరింత పతనమవుతుందని తెలిపారు. మీ సంపదలో 55 శాతం వెనక్కు లాక్కుంటామని చెబుతుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అవినీతి ఢిల్లీ లిక్కర్ స్కామ్ వరకూ పాకిందన్నారు. తెలుగు సినిమా ఇండ్రస్టీ ట్రిబుల్ ఆర్తో సూపర్ హిట్ సినిమా ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేసి ఢిల్లీకి డబ్బులు పంపుతుందని వెల్లడించారు.కేంద్రంలో కాంగ్రెస్ వస్తే ప్రజల సొమ్ముకు రక్షణ లేకుండా పోతుం దన్నారు. లిక్కర్ కేసు బయటపడ్డాక ఇద్దరు తోడు దొంగలు ఎవరో అర్థమయిందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకగూటి పక్షులేనన్నారు. మొన్నటి వరకు తెలంగాణను బిఆర్ఎస్ దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను దోచుకుంటోందని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం అతి పెద్ద కుంభకోణం అని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఓటుకు నోటు కేసును తొక్కిపెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ వేర్వేరు కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం స్కాంపై కాంగ్రెస్ మాట్లాడిందన్నారు. అధికారంలోకి రాగానే కాళేశ్వరం స్కాంను తొక్కిపట్టిందని విమర్శించారు. స్కాంలపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు సహకరించుకుంటున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజల్లో ఆందోళన కలిగిస్తూ తెలంగాణ సమాజాన్ని విచ్ఛిన్నం చేయుటకు కాంగ్రెస్ యత్నం అలాంటి వారి ఆటలు సాగనివ్వంగల్లీ గల్లీలో కాంగ్రెస్ చేస్తున పాపాలను కార్యకర్తలకు వివరించి మూడవసారి బిజెపిని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలను కోరారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో రాజ్యాంగంపై రాజ్యవంశీయులైన రాహుల్గాంధీ కుటుంబం చేసిన పాపాలను ఎండగట్టంతో పాటు వారి బాగోతాలు బయటపెడతామని హెచ్చరించారు. ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజల్లో ఆందోళన కలిగిస్తూ తెలంగాణ సమాజాన్ని విచ్ఛిన్నం చేయుటకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, అలాంటి వారి ఆటలు సాగినవ్వమన్నారు. పేదవారి సంక్షేమమే బిజెపి సంకల్పమని తెలంగాణ ప్రజల్లో బిజెపిపై అత్యంత విశ్వాసం కనబరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు నాలుగు వందేభారత ఎక్స్ప్రెస్లతో పాటు 40 రైల్వేస్టేషన్లు ఇచ్చామని గుర్తు చేస్తూ రాష్ట్రంలో ఎన్నో జాతీయ రహదారులు వేసి రవాణా సౌకర్యం కల్పించడమే కాకుండా అన్ని రంగాలలో రాష్ట్రానికి సముచిత న్యాయం చేశామన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్రావు, కామారెడ్డి ఎంఎల్ఎ వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మహిళా మోర్చా, యువ మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు తదితరులు పాల్గన్నారు.

## పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సి అభ్యర్థిగా ఆదార్ పార్టీ అధ్యక్షులు




▶▶ డా. ఈడా శేషగిరి రావు గౌడ్

**జయభేరి, ఖమ్మం :**

ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఖమ్మం వరంగల్, ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్ సి అభ్యర్థిగా ఆదార్ పార్టీ (చపాతీ రోలర్) అధ్యక్షులు డా. ఈడా శేషగిరి రావు గౌడ్ పోటీ చేస్తున్నారని తెలిపారు. తను ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో జన్మించానని అన్నారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంతో పాటు వారి తండ్రి స్వాతంత్ర్య సమరయోధులుగా, తల్లి సర్పంచ్ గా, జెట్పిటిసి సభ్యురాలిగా పనిచేసారు. ఉన్నత విద్యావంతుడుగా ఎమ్ ఎస్సి జెనెటిక్స్, ఎల్.ఎల్.ఎమ్ పూర్తి చేసి పార్టీ ఫిరాయింపుల చట్టం మీద పిహెచ్ డి పట్టా పొందారు. స్వాతంత్ర్య భావాలు కలిగిన శేషగిరి రావు ప్రతినిత్యం సమాజానికి ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎంతో మంది పేదలకు సేవ చేయడంతో పాటు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రకటించేవారు. 1999 లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసారు. 2022 లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలలో సైతం పోటీ చేసారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయవాదుల సంఘం సెక్రెటరీగా గవర్నమెంటు తరపున హైకోర్టు న్యాయవాదిగా పని చేసారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, గోప సంఘంలో రెండు పర్యాయాలు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసారు. రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ సంఘం గౌరవ చైర్మన్ గా గౌడల ఐక్యతే ధ్యేయంగా జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో ఉన్న గౌడ ప్రముఖులందరినీ ఏకం చేసి గౌడ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టు న్యాయవాదిగా పని చేస్తూ బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టీ ప్రజల ఐక్యం కోసం జాతీయ స్థాయిలో ఆదార్ పార్టీని స్థాపించి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 43 స్థానాలలో ఆదార్ పార్టీ తరపున అభ్యర్థులను నిలిపి 63 వేల ఓట్లను సాధించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆదార్ పార్టీ తరపున 17 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను బరిలో నిలిపారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికలలో విద్యావేత్తలను, మేధావులను శాసనమండలికి పంపాలని ఆయన కోరారు. వ్యక్తిగతంగా సౌమ్యుడిగా, నీతి నిజాయితీపరునిగా మంచి పేరు ఉండడంతో ఈడా శేషగిరి రావు గౌడ్ అభ్యర్థిత్వాన్ని పలువురు బలపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి సుదర్శన్, ఖమ్మం ఎంపి అభ్యర్థి కుక్కల నాగయ్య గౌడ్ మరియు, మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు శామ్లా నాయక్, హైద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జమీల్, గద్దల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి తెలంగాణలో ఓటింగ్

**జయభేరి, హైదరాబాద్, మే 1:**

తెలంగాణ ప్రజలు ఐదు నెలల వ్యవధిలో మరోసారి ఓటు వేయడానికి సిద్ధమయ్యారు. ఈ సారి లోక్ సభ సభ్యులను ఎన్నుకోనున్నారు. మే 13న లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో 525 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని సీఈవో వికాస్ రాజ్ ప్రకటించారు 285 మంది అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారని తెలిపారు. అత్యధికంగా సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి 45 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అత్యల్పంగా ఆదిలాబాద్ స్థానంలో 12 మంది పోటీ చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఓటరు స్లిప్పుల పంపిణీ ఇప్పటికే ప్రారంభమయింది. హైదరాబాద్ లో లోక్ సభ ఎన్నికల నిమిత్తం 3986 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో 23 బ్యాలెట్లను వాడుతున్నారు. అభ్యర్థులు ఎక్కువగా బరిలో ఉన్నందున 7 స్థానాల్లో 3 ఈవీంలను వాడాల్సి ఉంటుంద. ఎన్నికల నిమిత్తం ఈసీతో మాట్లాడి అదనంగా ఈవీఎంలను తెప్పిస్తున్నారు. జిల్లాల్లో ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ల ప్రింటింగ్ ప్రక్రియ మొదలైంది. మే 3వ తేదీ నుంచి హోమ్ ఓటింగ్ ప్రారంభమవుతుందని సీఈఓ వికాస్ రాజ్ ప్రకటించారు. వృద్ధులు, వికలాంగులు దీర్ఘాలిక వ్యాధిగ్రస్తులు, మంచానికే పరిమితమైన వాళ్ళు మానసిక వ్యాధులు ఉన్నవాళ్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెసులుబాటును కల్పించింది. ఈ విధానం కోసం దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటికి ఎన్నికల అధికారులు సిబ్బందితో కలిసి వెళ్లి డైరెక్ట్ బాక్సులను పోలింగ్ స్లిప్పులను బ్యాలెట్ పేపర్లను తీసుకొని వెళ్లి వారి చేత రహస్యంగా ఓటు వేయిస్తారు. ఈసీ లెక్కల ప్రకారం ప్రస్తుతం తెలంగాణలో 80 ఏళ్లు దాటిన ఓటర్లు 4.87 లక్షల మంది ఉన్నారు. దరఖాస్తుదారుల ఇంటికి అధికారులే వెళ్లి ఓటు వేయిస్తారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓట్ వేసేటప్పుడు ఎలా అయితే రహస్య ఓటింగ్ ఉంటుందో ఇంటి నుంచే ఓటు వేసేటప్పుడు కూడా ఓటర్ ఎవరికి ఓటేస్తున్నారో ఎవరికీ తెలిసే అవకాశం లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటారు. కర్ణాటకతో పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓట్ ఫ్రం హోం సౌకర్యాన్ని కల్పించారు. లోక్ సభ ఎన్నికల్లో తొలిసారిగా ఓట్ ఫ్రమ్ హోమ్ ఇంటి నుంచే ఓటు వేసే వెసులుబాటును అందుబాటులోకి తెచ్చింది. దేశంలో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు దేశంలో 88.4 లక్షల మంది ఓటు వేసేవారు ఉన్నారని ఈసీ ఇటీవలే తెలిపింది. 85 ఏళ్ల వయసుపై బడిన వారు 82 లక్షల మంది వృద్ధులు ఉన్నారని పేర్కొంది. వందేళ్లకుపై బడిన వారు 2.18 లక్షల మంది ఉన్నారని భారత ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది.

# రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటితో గెలిపిద్దాం



» మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ అధ్యక్షతన కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 3వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొన్ని సమగ్రంగా చర్చించి నగర 3వ డివిజన్ నూతన అధ్యక్షుడిగా కోనేటి వెంకట్ ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యుల కు శుభాకాంక్షలు తెలియజేసి బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు.

**ప్రధాన కమిటీ :** వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ బిక్షపతి నాయక్, వైస్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి పిన్నపురెడ్డి, జనరల్ సెక్రటరీ పింగిళి జోగి రెడ్డి, జాయింట్ సెక్రటరీ బింగి శ్రీనివాస్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బానోత్ పాండు.

**యూత్ కమిటీ :** ప్రెసిడెంట్ పప్పుల జోసెఫ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మసిరెడీ మధుసూదన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాగిడి రాజేష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సతీష్ బాబు వెంగలదాసు,జాయింట్ సెక్రటరీ శ్యామల వంశీ, అర్గనైజింగ్ సెక్రటరీ డబ్బేటి రవి తేజ.

**సీనియర్ సిటిజెన్ కమిటీ :** ప్రెసిడెంట్ గంధమాల నర్సింగ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సొమోజు మురళీధర్, వైస్ ప్రెసిడెంట్ వర్జెల్లి రాములు జనరల్ సెక్రటరీ కుక్కునూరు శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఆలేటి మధుసూదన్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**జయభేరి, దేవరకొండ :**

ఫ్యాన్ రిపేరు చేస్తుండగా ప్రమాదవశత్తు ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన బుధవారం ఇద్ధంపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇదంపల్లి గ్రామస్తుడైన పిన్నపురెడ్డి జైపాల్ రెడ్డి (48) ఎలక్ట్రిషన్ పనిలో భాగంగా తన గ్రామస్తురాలైన ఎస్ కే బాల్ బి ఇంట్లో ఫ్యాన్ రిపేరు చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఫ్యాన్ రిపేర్ చేస్తూ కరెంట్ షాక్ గురై చనిపోవడం జరిగిందని, మృతుని తండ్రి పిన్నపురెడ్డి పాపిరెడ్డి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దేవరకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నర్సింహులు తెలిపారు.

## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

» ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, కాప్రా :**

మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దీన్, మహేష్ గౌడ్, డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తజవుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## డాన్స్, కరాటే ఉచిత సమ్మర్ క్యాంపులు ప్రారంభం

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉచిత సమ్మర్ క్యాంపు లను అధ్యక్షుడు NVT, చింతపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నెలవలపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్,PJ శాంసన్ మరియు సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వారు మాట్లాడుతూ... దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కళాకారులకు క్రీడాకారుల కు ఎప్పుడు అండగా ఉంటుందని. సమాజ సేవలో ముందుంటుందని.. ఈ సందర్భంగా వారు చెబుతూ విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని, అలాగే ముఖ్యంగా ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని, ఈ సందర్భంగా వారు అన్నారు. డాన్స్ లో కరాటే లో కలిపి 90 మంది విద్యార్థులు జాయిన్ కావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, పంతు లాల్ నాయక్, తాళ్ల సురేష్, రాజ్ కుమార్ రెడ్డి, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, వస్కుల కృష్ణయ్య, సలేశ్వర్ యాదవ్, రంజాన్ బేగ్, శేఖర్, G శేఖర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, త్రివేణి, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, హనుమంతు సాయి, ప్రసన్న, బాలాజీ, పవన్, సైదులు, రాజు, రఫీ, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తున్న బీజేపీ కి గుణపాఠం చెప్పాలి

**జయభేరి, దేవరకొండ :**



కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తున్న బీజేపీ, మోదీ ప్రభుత్వానికి కార్మికలోకం గుణపాఠం చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలు దేవరకొండ పట్టణంలోని సీపీఐ పల్లా పర్వత్ రెడ్డి భవన్,పడమటిపల్లిలోని పల్లా కిష్టారెడ్డి భవన్,తూర్పుపల్లి, తెలుగుపల్లి, ఎల్లారెడ్డి బావి,ఏఐటీయూసీ హమాలీ,సివిల్ సప్లై,ఆర్టీసీ,ఫర్టిలైజర్,హాస్పిటల్ లలో ఘనంగా సీపీఐ, ఏఐటీయూసీ కార్మిక జండాలను ఎగరవేసి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మేడే కార్మిక ఎర్రజండాను ముఖ్య అతిధిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ఎగరవేశారు. అనంతరం కార్మికులనుద్దేశించి పల్ల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. చికాగో నగరంలో 1835 లో పెట్టుబడి దారులకు,కార్మికులకు మధ్య జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు మరణించారాని,వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ,శ్రమ దోపిడీని రూపుమాపెందుకు గాను 18గంటల పనివిదానాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులకు 8 గంటల పని విధానం కావాలని జరిగిన పోరాటంలో అసవులు బాసిన అమరుల నెత్తురులో తడిసిన గుడ్డను ఎర్రజండగా కార్మికులు ఎగరేసి హక్కులను సాధించారాని అన్నారు. నాటి నుండి నేటివరకు కార్మిక, కర్షక, శ్రామికుల కొరకు వారి సమస్యలు పరిష్కారం కొరకు ఎర్రజండా పోరాడుతున్నదని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తెచ్చిందని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ నరేంద్ర మోదీ ని కార్మికలోకం ఏకమై సాగానంపాలని అన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్ ,కార్పొరేట్ల పరం చేస్తూ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించడానికి కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు.8గంటల పనివిధానాన్ని రద్దుచేసి 12గంటల పనివిధానాన్ని అమలుకు కుట్రలు చేస్తున్న బీజేపీకి గుణపాఠం చెప్పాలని అన్నారు.అన్ని రంగాల కార్మికులకు ,రైతులకు,పేదలకు దళితులకు,ప్రమాదకారిగా మారిన మతతత్వ బిజెపి పార్టీని ప్రజలు, కార్మికులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సీపీఐ,ఏఐటీయూసీ పక్షాన కార్మికులు,ప్రజలు నిలబడి కార్మిక చట్టాల అమలుకై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ మేడే వేడుకల్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పునూతల వెంకటయ్య,దేపా సుదర్శన్ రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకటరాములు, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు పల్లా రంగారెడ్డి,వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కిన్నెర యాదయ్య, పగిళ్ల బుచ్చయ్య,తోటపల్లి నగేష్, ఆర్టీసీ మైనోద్దీన్, నీల వెంకటయ్య,కందుకూరి శీను,జ్యోతి బస్, జక్కా మాధవరెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటయ్య, కాటం గోవర్ధన్,భారీములు, జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ గూడ లో ఘనంగా మేడే వేడుకలు

» కార్మికులు ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకోవాలి - మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణు వర్ధన్ రెడ్డి

**జయభేరి, మే 1:**

కార్మిక దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా జగన్ గూడ గ్రామంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణు వర్ధన్ రెడ్డి హాజరై కార్మికులతో కలిసి జెండాను ఎగురవేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యాజమాన్యాలు కార్మికుల కు పనికి తగ్గ వేతనం అందిస్తూ కార్మికుల కష్ట సుఖాల్లో పలుపంచుకోవాలని సూచించారు. అదేవిధంగా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## మైసమ్మగూడలో ఘనంగా మేడే వేడుకలు



**జయభేరి, మేడ్చల్ :**

కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉంటే తమ హక్కులను సాదించుకోవచ్చని ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు నర్సింగ్ అన్నారు. బుధవారం మే డే దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఐ.ఎఫ్.టీ.యూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతీ ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, దామోదర్, శేఖర్, నాగరాజు, వెంకటేష్, మహేందర్, రవి, శివ, వీరేష్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాశీలో జరిగే కోటిలింగార్చనకు మట్టి లింగాలు

» తయారుచేసిన దేవరకొండ వాసవి మహిళామూర్తులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణతో మట్టితో కోటి శివలింగాలను తయారు చేశారు. కాశీలో కార్తీక పౌర్ణమి రోజు జరిగే కోటి లింగార్చన సందర్భంగా ఈ మహోత్తర కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. శివలింగాలను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తయారు చేశారు. విశ్వహిందూ పరిషత్ వారు మట్టిని వారే భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య మహిళలకు ఆ పరమేశ్వరుడీ కృపతో మీకు, మీ కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఇవ్వాలని పట్టణ ఆర్య సంఘం సభ్యులు తెలిపారు.

## కార్మికులతో కలిసి జెండా ఎగురవేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**జయభేరి, కాప్రా :**

మేడే సందర్భంగా మీర్పెట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘం, పెయింటర్ సంఘం, కార్మిక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం తాపీ, పెయింటర్ కార్మికులతో, పారిశుధ్య కార్మికులతో కలిసి జెండా ఎగురవేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కార్మికులుగా మీకున్న సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆ దిశగా నా సహా సహకారాలు పూర్తిగా మీకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, బాబు, చిన్న దుర్గయ్య, కత్తుల రాజ్ కుమార్, కొయ్యడ జయపాల్, నరహరి, కరుణాకర్, మౌల, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.



## నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు

✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బండారి రవీందర్ ఎన్నికైన సందర్భంగా వారిని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీకార్యాలయంలో అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, జంట కార్పొరేషన్ల మేయర్లు సామల బుచ్చి రెడ్డి, జక్క వెంకట్ రెడ్డి లతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జంట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడంతో పాటు పార్టీని బలోపేతం చేయడంలో సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, చీరాల నర్సింహా, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, లేతాకుల రఘుపతి రెడ్డి, మీసాల కృష్ణ, జక్కా రాములు, శ్రీధర్ గౌడ్, శ్రీహరి గౌడ్, రవి, రాసాల మహేష్, సంటి శివ, బొమ్మకు విశ్వనాథ్, జావీద్ ఖాన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కు ఓటేద్దాం.. సునీత మహేందర్ రెడ్డిని గెలిపిద్దాం గెలిపిద్దాం..



✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ లోని 20, 19, 18, 17, 7, 6 డివిజన్ లలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై పలు కాలనీలలో ప్రచారం చేసారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో సునీత మహేందర్ రెడ్డిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో భారీ మెజారిటీ తీసుకువచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల వలె పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, st సెల్, sc సెల్ నాయకులు, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవిలో మజ్జిగ పంపిణీ

- వాసవి క్లబ్ జోనల్ ఇంచార్జ్ తెలుకుంట్ల ప్రకాష్..
- మేడ్చల్ జిల్లా ఇన్చార్జీలు సిద్ధి రాజేందర్, శ్రీనివాస్ హాజరు
- సుమారుగా 10 వేల గ్లాసులు మజ్జిగ పంపిణీ..




✍ జయభేరి, మేడిపల్లి :

ఎండాకాలం ఎండలు 46 డిగ్రీల సెల్సియస్ దాటడంతో మేడే సంబరాలు పురస్కరించుకొని బోడుప్పల్ కార్పొరేషన్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు సుమారుగా పదివేల గ్లాసుల చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ జోనల్ ఇన్చార్జ్ తేలు కుంట్ల ప్రకాష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జీలు సిద్ధి రాజేందర్, శ్రీనివాస్ లు హాజరై ఈ చల్లని మజ్జిగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మే డే సంబరాలు పురస్కరించుకొని ఎండాకాలంలో ఎండలు ఎక్కువ కావడంతో అత్యవసర పరిస్థితుల్లో ఎండల్లో వచ్చిపోతున్న కాలినడకన, వాహన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలిసి బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బోడుప్పల్ వాసవి క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా చక్కటి, చల్లని కూల్ వాటర్ తో మజ్జిగ ప్యాకెట్లు డ్రమ్ములలో కలిపి ప్రయాణికులకు ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి బస్సులలో, కార్లలో కాలినడకన వెళుతున్న ప్రయాణికులకు ఎదురు వెళ్లి చల్లని మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మరెన్నో తీసుకొని ఈ వేసవికాలంలో ఇంకా ప్రజలకు దగ్గర అయ్యే కార్యక్రమాలు చేపడతామని, ప్రయాణికులు ఎవరు కూడా ఎండలలో ఎండల్లో తిరగకూడదని, వేసవి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో రక్తదాన శిబిరాలు, ఫ్రీ మెడికల్ క్యాంప్స్, స్కూల్ పిల్లలకు స్కూల్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాలు, ఆర్ఫనేజ్ అండ్ ఓల్డ్ ఏజ్ అనాధాశ్రమాలకు నిత్యవసర సరుకుల పంపిణీ, ట్రాఫిక్ పోలీసులకు పొల్యూషన్ మాస్క్ పంపిణీ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ వాసవి క్లబ్ సభ్యులు నరేందర్, ప్రకాష్, మహేష్,మహేష్, రాజేష్,రాజేష్ బ్యాంక్, గిరి ప్రసాద్, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, మనోజ్ కుమార్, ప్రగతి, శ్వేత, దీపిక, శిరీష, రాధిక, యువతి యువకులు తదితరులు హాజరయ్యారు.

# అక్రమ నిర్మాణాలకు నిలువెత్తు నిదర్శనం

- అధికారులకు అక్రమాలపై ఫిర్యాదులు చేస్తే పొంతన లేని సమాధానాలు
- బాబాగూడ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణం
- ఎవరేం చేస్తారూ అన్న ధీమాతో వెలుస్తున్న నిర్మాణాలు
- ప్రత్యేకాధికారుల పాలనలో కొరవడిన పర్యవేక్షణ
- మండలం బాబాగుడా లో జోరుగా అక్రమ నిర్మాణాలు
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు.. అధికారుల తీరుపై విమర్శల వెల్లువ



✍ జయభేరి, మే 1:

పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తరువాత అధికారుల జోరు కొనసాగుతుంది. గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించిన కూడా వారు ఎప్పుడు వస్తున్నారో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది దీనితో అధికారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో జరుగుతున్న అక్రమాలను ప్రోత్సహిస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి అని అనుకుంటున్నారు ఏమో కాసుల కోసం వేట మొదలుపెట్టారు అని గ్రామంలో బహిరంగంగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. శామీర్ పేట్ మండలంలోని బాబాగూడా గ్రామంలో ఇండ్ల మధ్యలో భారీ షెడ్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం కొనసాగిస్తున్నారు. దీనిపై అక్రమార్కులు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాన్ని చేస్తున్నారు అని గ్రామపంచాయతీ లో పలుమార్లు ఫిర్యాదులు చేసిన కూడా పట్టించుకునే వారే కరువయ్యారు. ఏమైనా అంటే నోటీసులు ఇచ్చాం చర్యలు తీసుకుంటాం అని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసాముబి అని చెబుతున్నారే తప్ప ఆక్రమ నిర్మాణం పై చర్యలు కాదు కదా కనీసం కనుచూపు కూడా లేదు. పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం తీసుకుంటాం...**

**- సాంబిరెడ్డి (డిఎల్ పిఓ)**

డిఎల్ పిఓ ను అక్రమ నిర్మాణాలపై చేరవాణిలో వివరణ కోరగా. అక్రమ నిర్మాణం పై వచ్చిన ఫిర్యాదులు విధితమే అని అక్రమ నిర్మాణం పై విచారణ చేపట్టాము గ్రామపంచాయతీ కార్యదర్శి కి అక్రమ నిర్మాణం పై పూర్తి వివరాలు సేకరించామని చెప్పాము అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని కూల్చివేత చేస్తామని చెప్పారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణం అని తెలిసినా కూడా అధికారులు కాలయాపన చేస్తున్నారు అంటే అధికారుల పనితీరు ఎలా ఉందో స్పష్టం అవుతుంది.

**అనుమతులు నిల్.. అక్రమాలు ఫుల్**

ఏ గ్రామంలోనైనా అభివృద్ధి కోసం పోటీపడి తమ గ్రామాన్ని ఆదర్శవంతంగా గ్రామంగా తీర్చిదిద్దాలి అనుకుంటారు. కానీ బాబా గూడ గ్రామం అందుకు భిన్నంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అక్రమాల్లో 'తమకు తామే సాటి తమకు లేరు పోటీ ' అన్నట్టుగా కొనసాగుతుంది. గతంలో పలుసార్లు గ్రామసభల్లో, సర్వసభ సమావేశాల్లో అక్రమ నిర్మాణాలపై అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు చలనం మాత్రం లేదు కేవలం నోటీసులకే పరిమితం అయిపోయారు అని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై పలు పత్రికల్లో ప్రచురించిన గాని అక్రమ నిర్మాణాలపై ఇంతవరకు ఇలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**కాసులు ఇస్తే 'సై' కనుచూపులు కరువు**

బాబాగూడ గ్రామంలో నిర్మాణాలు నిర్మించాలి అంటే అనుమతులతో పనిలేదు అధికారుల చేతులు తడిపితే చాలు అక్రమ నిర్మాణాలపై వారి అండ దండలు ఉంటాయని గ్రామస్తులు అనుకుంటున్నారు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు తమ విధి నిర్వహణను మరిచి కాసులకు కక్కుర్తి పడుతున్నారు. గ్రామంలో ఎవరైనా చిన్నపాటి నిర్మాణం చేపడితే చాలు అనుమతులు లేవంటూ నానా హంగామా చేసి కూల్చివేతలు చేపట్టే అధికారులకు బాబా గూడలోని ఇండ్ల మధ్యలో నిర్మిస్తున్న భారీ షెడ్ వారి కంటికి కనిపించడం లేదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు అని అధికారులు పాలు మార్లు చెప్పిన కేవలం మాటల వరకే నా అని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో భారీ చేరికలు



✍ జయభేరి, కుత్బుల్లాపూర్ :

నాలుగుసార్లు కార్పొరేటర్గా ప్రజల ఆశీర్వాదంతో గెలిచి, భారతీయ జనతా పార్టీలో చేరుతాం, రేపటి ఎన్నికలలో మిమ్మల్ని గెలిపించుకుంటామంటూ అనేకమంది నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి చేరుతున్నారు. వారందరికీ శుభాకాంక్షలు

నాలుగు నెలల క్రితమే అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అనేక హామీలు ప్రజలకు ఇచ్చారు. ప్రతీ మహిళకు నెలకు 2,500 రూపాయలు ఇస్తామని చెప్పారు. అది ఇప్పటి వరకూ జరగలేదు. చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పారు. వృద్ధులకు రూ. 4000 పెన్షన్ ఇస్తామని చెప్పారు. వికలాంగులకు రూ. 6000 ఇస్తామన్నారు. మహిళా సంఘాలకు రూ. 10 లక్షలు రుణం ఇస్తామన్నారు. కూలీలకు, ఆటో కార్మికులకు పెన్షన్లు ఇస్తామన్నారు. వీటిలో ఏదీ నెరవేర్చలేదు. మరి అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు మళ్లీ ఎలా వేస్తారు.

ప్రధాని మోదీ కరోనా కాలంలో పేదలు ఆకలితో అలమటించకూడదని ప్రతీ ఇంటికీ నెలకు మనిషికి ఐదు కిలోల చొప్పున ఇచ్చారు. ఇప్పటికీ ఇస్తున్నారు. కరోనా వ్యాక్సిన్లు రెండు డోసులు దేశ ప్రజలందరికీ ఉచితంగా ఇప్పించిన వ్యక్తి నరేంద్రమోదీ. పేదల ఇళ్లలో టాయిలెట్లు లేకపోవడంతో మహిళలు చాలా ఇబ్బందులు పడేవారు. ప్రధాని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి 12 కోట్ల టాయిలెట్లు కట్టించారు. జన్ ధన్ ద్వారా 50 కోట్ల మంది పేదలకు బ్యాంకు అకౌంట్లు ఓపెన్ చేశారు. చిన్న వ్యాపారస్తులు కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్స్ చేసుకునే అవకాశం కల్పించారు ప్రధాని మోదీ. 2 లక్షల 50 వేల ఇళ్లు ప్రధాని మోదీ పేదలకు కట్టించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు ఐదు లక్షల రూపాయల వరకూ వైద్యసదుపాయం కల్పించారు. ప్రమాదవశాత్తూ చనిపోతే 4 లక్షలు, ఆరోగ్య సమస్యలతో చనిపోతే 2 లక్షల ఇన్సురెన్స్ కల్పించారు. దశాబ్దాలుగా కోర్టులో నానుతున్న అయోధ్య రామాలయాన్ని ప్రపంచ స్థాయిలో గొప్పగా కట్టించారు ప్రధాని మోదీ. దేశంలో శాంతి భద్రతలు ఉండాలంటే, ఆర్థికంగా దేశం పటిష్టంగా ఉండాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, బీజేపీని గెలిపించాలని ప్రార్థన.

రాజకీయ నాయకునిగా నేను మీకు 23 ఏళ్లుగా తెలుసు. కరోనా కాలంలో ఆరోగ్యమంత్రిగా ఎలా సేవ చేసానో మీకు తెలుసు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు సన్నబియ్యం పెట్టించడానికి ఎంతగానో కృషి చేశాను. మల్కాజ్గిరిలో నన్ను ఎంపీగా, నరేంద్రమోదీ ని ప్రధానిగా గెలిపించాలని అందరినీ కోరుతున్నాను.



## హక్కులు సాధించడంలో బీజేపీ ఎంతో కృషి చేసింది

✍ జయభేరి, అల్వాల్ :

వీబీఆర్ గార్డెన్స్, అల్వాల్లో ఎస్సీ మోర్చా మీటింగులో పాల్గొన్న ఈటల రాజేందర్. రిజర్వేషన్ అంశంపై భాధ్యతాయుతంగా ఉండవలసిన ముఖ్యమంత్రి బీజేపీ పార్టీపై అకారణంగా నిరాధార ఆరోపణలు చేయడం దురదృష్టకరం. అంబేద్కర్ దేశంలోని దళిత జాతుల జీవన స్థితగతుల గురించి, వారు అనుభవిస్తున్న దయనీయ పరిస్థితుల విషయంలో లండన్లో స్వతంత్ర్యానికి పూర్వమే వేదికలపై ప్రసంగించారు. స్వతంత్ర్యానంతరం వారికి రిజర్వేషన్లు ఉండాలని, లేకపోతే సమాజంలో కలిసి ఉండే పరిస్థితులు ఉండవని భావించి, రాజ్యాంగంలో రిజర్వేషన్ల అంశాన్ని పొందుపరిచారు అంబేద్కర్. అంతేతప్ప కాంగ్రెస్ పార్టీకి రిజర్వేషన్లకు ఏమాత్రం సంబంధం లేదు. అంతకు పూర్వమే సాహు మహరాజ్ కూడా నిమ్నకులాలు, అణగారిన వర్గాల గురించి పోరాటాలు చేశారు. గతంలో ఓబీసీలకు రిజర్వేషన్ ఉండేది కాదు. అనంతరం 1962 తర్వాత అనేక కమిటీలు ఏర్పాటు చేసి, వారికి కూడా రిజర్వేషన్లు కల్పించారు.

కాంగ్రెస్ పార్టీలో రాజీవ్ గాంధీ కులాల ప్రాతిపదికగా రిజర్వేషన్లు ఉండకూడదని వాదించేవారు. దానికి సంబంధించిన రుజువులు కూడా నా వద్ద ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి రిజర్వేషన్ల గురించి మాట్లాడే అర్హత లేదు. దానికి బీజేపీని ఈ విషయంలో విమర్శించే హక్కు లేదు. కాంగ్రెస్ పార్టీ బీజేపీపై అబద్ధపు ప్రచారాలు చేస్తోంది. గతంలో బీజేపీ ప్రధానులు ఎవ్వరూ కూడా రిజర్వేషన్లు తీసివేస్తామని చెప్పలేదు. నరేంద్రమోదీ కూడా 10 ఏళ్లుగా ప్రధానిగా ఉండి ఏనాడూ రిజర్వేషన్లు తీసేస్తామని ప్రకటించలేదు. అనేక ఇతర కులాలను కూడా ఓబీసీలలో చేర్చింది. ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారికి కూడా రిజర్వేషన్లు ప్రకటించిన ఘనత నరేంద్రమోదీదే. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న కాలంలో ఎన్నడూ ఓబీసీలు గానీ, దళితులు గానీ మంత్రివర్గంలో లేరు. కేవలం ప్రధాని నరేంద్రమోదీ కాలంలోనే అనేకమంది దళితులు, ఓబీసీలు, మహిళలు మంత్రులుగా పెద్ద హోదాలో ఉన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీజేపీదే. కేవలం అబద్ధపు ప్రచారాలు మాత్రం చేస్తున్నారు. వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలోనే మైనారిటీలకు చెందిన మేధావి, మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా చేశారు. నరేంద్రమోదీ కూడా రాష్ట్రపతిగా దళితుడైన రామ్నాథ్ కోవిందున్, అనంతరం ఆదివాసీ స్త్రీ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా చేశారు.

అలాంటి ప్రధాని నరేంద్రమోదీని ఎంతగానో విమర్శిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ. మోదీ మళ్లీ ప్రధాని అయితే దేశం తిరోగమిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు రాహుల్ గాంధీ. కానీ దశాబ్దాలుగా లేని అభివృద్ధి కేవలం మోదీ ప్రధానిగా ఉన్న పదేళ్ల కాలంలో భారత దేశం సాధించింది. అన్ని రంగాలలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదంతో ఎన్నో వస్తువులు దేశంలో తయారవుతున్నాయి. ఒకప్పుడు ఎలక్ట్రానిక్ వస్తువులు దిగుమతి చేసుకునే భారత్ నేడు ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగింది. మోదీకి ఎందుకు ఓటు వేయాలో నేడు ప్రశాంతంగా నిద్రపోతున్న కాశ్మీర్ ప్రజలను అడగండి, మన సైనికులను అడగండి, మన పల్లెలలో స్వచ్ఛ భారత్ పథకం కింద 12 కోట్ల టాయిలెట్లు పొందిన మహిళలను అడగండి చెప్తారు. డిజిటల్ ట్రాన్సాక్షన్స్ జరుపుతున్న చిన్న చిన్న వ్యాపారులను అడగండి, కరోనా కాలంలో ఉచితంగా వ్యాక్సిన్లు పొందిన ప్రజలను అడగండి చెప్తారు.

మొట్టమొదటి సారిగా తెలంగాణ గడ్డ మీద అత్యధిక ఎంపీ సీట్లు గెలుచుకోబోతోంది బీజేపీ. మొదటి సారిగా మల్కాజ్గిరిలో కాషాయ జెండా ఎగురబోతోంది. వార్డు మెంబరు నుండి ఎంపీ స్థాయికి ఎదగాలని కలలు కన్న కార్యకర్తల, నాయకుల ఆశలు నేడు ఫలించబోతున్నాయి. అందరూ పొరపొచ్చాలు, బేధాభిప్రాయాలు పక్కన పెట్టి కలిసి కట్టుగా పని చేయాలని కోరుతున్నాను. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు ప్రధాని మోదీ మాత్రమే. నేడు ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే. గతంలో కార్మికులు 14 నుండి 16 గంటల పాటు పని చేసేవారు. వారి హక్కులు సాధించడంలో కూడా భారతీయ జనతా పార్టీ ఎంతో కృషి చేసింది. వారందరికీ మే డే సందర్భంగా శుభాకాంక్షలు



# 'పంజా' విసిరిన పంజాబ్.. చెపాక్‌లో చెన్నైపై ఐదో విజయం

**పదిహేడో సీజన్‌లో రికార్డు ఛేదనతో చరిత్ర సృష్టించిన పంజాబ్ కింగ్స్ మరో విజయం సాధించింది. చెపాక్ గడ్డపై తమకు తిరుగులేదని చాటుతూ.. చెన్నై సూపర్ కింగ్స్ ను ఐదోసారి చిత్తుగా ఓడించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టి 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. మొదట చాహర్(2/16), హర్‌ప్రీత్(2/17)ల విజృంభణతో గైక్వాడ్ సేనను 162కే కట్టడి చేసిన పంజాబ్.. స్వల్ప ఛేదనలో ఏమాత్రం తడబడలేదు. ఓపెనర్ జానీ బెయిర్‌స్టో(46), రీలే రస్సో(43)లు కీలక భాగస్వామ్యంతో పంజాబ్‌ను గెలుపు దిశగా నడిపారు. ఈ ఇద్దరూ వెనుదిరిగాక శశాంక్ సింగ్(25 నాటౌట్), కెప్టెన్ సామ్ కరన్(27 నాటౌట్)లు మరో వికెట్ పడకుండా జట్టును విజయ తీరాలకు చేర్చారు.**


చెన్నై నిర్దేశించిన మోస్తరు లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్(0) ఓపెనర్లు ధనాధన్ ఆడారు. ఓపెనర్‌గా వచ్చిన ఇంప్యాక్ట్ ప్లేయర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(13) వరుసగా బౌండరీతో ఊపుతెచ్చాడు. అయితే.. ఐపీల్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న రిచర్డ్ గ్లీసన్ ఓవర్లో షాట్ మిస్ కావడంతో గైక్వాడ్ చేతికి చిక్కాడు. దాంతో, 19 రన్స్ వద్ద పంజాబ్ తొలి వికెట్ పడినా గత మ్యాచ్ సెంచరీ హీరో జానీ బెయిర్‌స్టో(46) రీలే రస్సో(43) అటాకింగ్ గేమ్‌తో సీఎస్కే స్పిన్నర్లపై విరుచుకుపడ్డారు.

జడేజా, అలీ ఓవర్లో సిక్సర్లతో చెలరేగిన బెయిర్‌స్టోను.. వరల్డ్ కప్ జట్టుకు ఎంపికైన శివం దూబే వెనక్కి పంపాడు. ఆ తర్వాత వచ్చిన శశాంక్ సింగ్(25నాటౌట్) జతగా రస్సో దంచాడు. అయితే.. 12వ ఓవర్ ఆఖరి బంతికి శార్దూల్ అతడిని బౌల్డ్ చేశాడు. అప్పటికీ 3 వికెట్లు పడినా మ్యాచ్ పంజాబ్ చేతుల్లోనే ఉంది.

ఆ సమయానికి కావాల్సిన రన్ రేటు 6 లోపే ఉండడంతో కెప్టెన్ సామ్ కరన్(27 నాటౌట్), శశాంక్‌లు తొందరపడకుండా ఆడారు. చెడ్డ బంతుల్ని బౌండరీ దాటిస్తూ చెన్నైని ఓటమి అంచున నిలిపారు. అయితే.. ముస్తాఫిజర్ మెయిడిన్ ఓవర్ వేయడంతో పంజాబ్ డగౌట్‌లో కొంద ఆందోళన కనిపించింది. కానీ, కొత్త బంతి తీసుకున్న మోయిన్ అలీ రన్స్ ఇచ్చాడు. ఇక గ్లీసన్ వేసిన 18 ఓవర్లో సామ్ కరన్ బౌండరీ బాదాగా.. శశాంక్ రెండు పరుగులు తీసి పంజాబ్‌కు 7 వికెట్ల విజయాన్ని అందించాడు.

సొంతగడ్డపై గత మ్యాచ్‌లో రెండొందలు కొట్టిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి తడబడింది. పంజాబ్ కింగ్స్ బౌలర్ల ధాటికి టాపార్డర్ బ్యాటర్లు కాడి ఎత్తేయగా.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(62) ఒంటరి పోరాటం చేశాడు. పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 55 రన్స్ కొట్టిన సీఎస్కేను స్పిన్నర్ స్పిన్నర్ హర్‌ప్రీత్ బ్రర్ దెబ్బ కొట్టాడు.

ఒకే ఓవర్లో బిగ్ హిట్టర్లు అజింక్యా రహానే(29), శివం దూబే(0) లను ఔట్ చేసి పంజాబ్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత వచ్చిన రవీంద్ర జడేజా(2)ను రాహుల్ చాహర్ ఎల్బీగా వెనక్కి పంపి సీఎస్కేను మరింత కష్టాల్లోకి నెట్టాడు. 70 పరుగులకే 4 వికెట్లు పడిన జట్టును సమీర్ రిజ్వీ(21)తో కలిసి గైక్వాడ్ ఆదుకున్నాడు. దాంతో, నిర్ణీత ఓవర్ల లో వికెట్ల 7 నష్టానికి 162 రన్స్ చేసింది.



# చర్మం టానింగ్ పోవాలంటే..

**మండే ఎండల్లో తిరిగితే సన్ టాన్ చర్మానికి పట్టేస్తుంది. అంటే చర్మం నల్లగా మారిపోతుంది. ఇంట్లో దొరికిన కొన్ని పదార్థాలతోనే చర్మానికి పట్టిన మురికిని, నలుపుదనాన్ని తగ్గించుకోవచ్చు.**

ఎండ వేడిమి వల్ల చర్మానికి సన్ టాన్ పట్టేస్తుంది. ఆ నలుపుదనాన్ని పోగొట్టుకోవడం కోసం బ్యూటీ పార్లర్ చుట్టూ తిరాగాల్సిన అవసరం లేదు. ఇంట్లో దొరికే పదార్థాలతోనే టానింగ్ పొగొట్టుకోవచ్చు. ఎండ వేడిమి వల్ల చర్మానికి సన్ టాన్ పట్టేస్తుంది. ఆ నలుపుదనాన్ని పోగొట్టుకోవడం కోసం బ్యూటీ పార్లర్ చుట్టూ తిరాగాల్సిన అవసరం లేదు. ఇంట్లో దొరికే పదార్థాలతోనే టానింగ్ పొగొట్టుకోవచ్చు.

శెనగపప్పును ఆరు గంటలు నానబెట్టాలి. తర్వాత మిక్సీలో పేస్ట్ చేసుకోవాలి. ఆ పేస్టును ఫ్రిజ్‌లో వారం రోజుల వరకు నిల్వ చేసుకోవచ్చు. ఇప్పుడు స్నానానికి ముందు కొద్దిగా పచ్చిపాలతో పాటు శెనగపప్పు పేస్టును కూడా కలుపుకోవాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని శరీరమంతా 2520 నిమిషాల పాటు ఉంచాలి. తర్వాత మసాజ్ చేసి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. నెల రోజుల పాటు ఇలా వాడితే టాన్ పోతుంది.

1 టీస్పూన్ ఓట్ మీల్‌ను, 1 టీస్పూన్ పెరుగుతో కలపండి. ఇది ఫేస్ స్క్రబ్‌లా పనిచేస్తుంది. ముఖాన్ని నీటిలో నానబెట్టి తర్వాత అప్లై చేయాలి. ఐదు నిమిషాలు మసాజ్ చేయండి. తర్వాత పావుగంట పాటూ అలాగే ఉంచాలి. చివరగా నీళ్లతో ముఖాన్ని కడిగి మంచి మాయిశ్చరైజర్ అప్లై చేయాలి.

పుచ్చకాయ పండ్ల రసం మీ ముఖంపై టాన్‌ను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ రసంలో విటమిన్ ఎ, విటమిన్ సి ఉంటాయి, 2 టీస్పూన్ల పుచ్చకాయ పేస్ట్ లో 1 టీస్పూన్ తేనె మిక్స్ చేసి చర్మానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి.

కాఫీలో క్లోరోజెనిక్ ఆమ్లం ఉంటుంది, ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఫలితంగా చర్మంపై కాఫీని ఉపయోగించడం వల్ల ఫ్రీరాడికల్స్, ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. 1 టీస్పూన్ కాఫీ పొడిని, 1 టీస్పూన్ తేనెతో కలపండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఇరవై నిమిషాలు ఉంచాలి. తర్వాత నీటితో కడిగేసుకోవాలి.

పసుపు పొడిని చిన్న గిన్నెలో వేయాలి. ఇప్పుడు కాఫీ పొడి, తేనె, పాలు కూడా పసుపులో వేసి కలపాలి. అలా తయారైన పేస్ట్ ను ముఖం, చేతులు, పాదాలకు అప్లై చేయాలి. ఇది పూర్తిగా ఆరిపోయే వరకు 1015 నిమిషాలు ఉంచండి. తర్వాత నీళ్లు చల్లి మరోసారి చర్మాన్ని మసాజ్ చేయాలి. ఇలా చేస్తే చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. కాబట్టి టాన్ పోతుంది.



# 'నువ్వే వెలుగు'

## భార్య అనుష్క శర్మకు లవ్లీ విషెస్ చెప్పిన విరాట్ కోహ్లీ

**బాలీవుడ్ నటి, తన భార్య అనుష్క శర్మకు భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. లవ్లీ నోట్‌తో విషెస్ చెప్పారు. ఆ వివరాలివే..**



బాలీవుడ్ నటి అనుష్క శర్మ నేడు (మే 1) తన 36వ పుట్టిన రోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భారత స్టార్ క్రికెటర్, ఆమె భర్త విరాట్ కోహ్లీ.. అనుష్కకు విషెస్ చెప్పారు.

అనుష్కకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విరాట్ కోహ్లీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రపంచానికి వెలుగు నువ్వే అంటూ లవ్లీగా విష్ చేశారు.

అనుష్కను చాలా ప్రేమిస్తున్నానంటూ విరాట్ కోహ్లీ పోస్ట్ చేశారు. "ఒకవేళ నేను నిన్ను కనుక్కోలేకపోయి ఉంటే.. అన్నీ కోల్పోయే వాడిని. నా ప్రేమకు హ్యాపీ బర్త్‌డే. మా ప్రపంచానికి నువ్వే వెలుగువు. మేం నిన్ను చాలా ప్రేమిస్తున్నాం" అని విరాట్ కోహ్లీ పోస్ట్ చేశారు.

విరాట్ కోహ్లీ, అనుష్క శర్మకు 2017 డిసెంబర్ 11వ తేదీన వివాహం జరిగింది. 2021 జనవరిలో వామిక అనే అమ్మాయి వారికి జన్మించారు.

విరాట్, అనుష్క ఇటీవలే 2024 ఫిబ్రవరి 15న రెండో సంతానంగా అబ్బాయిని పొందారు. అతడికి అకాయ్ అని ఈ స్టార్ దంపతులు నామకరణం చేశారు.



# మూవీభేరి



## అప్పుడే పాపులర్ బ్రాండ్ ప్రమోషన్‌లో స్టార్ హీరో కూతురు..!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో స్టార్ సెలబ్రిటీలు పాపులర్ బ్రాండ్స్‌ను ప్రమోట్ చేయడం సర్వసాధారణంగా జరిగేదే. అయితే స్టార్ హీరోల కూతుళ్లు కెరీర్ తొలినాళ్లలోనే లీడింగ్ బ్రాండ్స్ ప్రమోషన్‌లో పాల్గొనడం చాలా అరుదైన విషయమే అని చెప్పాలి. కేవలం ఒక్క సినిమా చేసి ఈ జాబితాలోకి వచ్చేసింది బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ కూతురు సుహానా ఖాన్. The Archies సినిమాతో డెబ్యూ ఇవ్వగా.. థియేటర్లలో విడుదలవుతుందనుకున్న ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోకపోయినా సుహానా ఖాన్ నటనపై అందరూ ప్రశంసలు కురిపించారు. కాగా ఈ స్టార్ కిడ్ పాపులర్ సోప్ బ్రాండ్ లక్స్‌కు బ్రాండ్ అంబాడిసర్‌గా వ్యవహరిస్తుందన్న వార్త ఇప్పుడు బీటౌన్‌లో చక్కర్లు కొడుతోంది. గత ఐదు దశాబ్దాలుగా ఇండియన్ సినిమాలోని బడా స్టార్లు మాత్రమే ఈ బ్రాండ్‌ను ప్రమోట్ చేశారు. ఇప్పుడు సుహానా ఖాన్ ఈ అవకాశం కొట్టేయడం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ యాడ్ కోసం సుహానా ఖాన్ భారీ మొత్తాన్నే తీసుకుందని ఇన్‌సైడ్ టాక్. ప్రస్తుతం సుజయ్ ఘోష్ డైరెక్షన్‌లో షారుఖ్ ఖాన్ నటిస్తోన్న సినిమాలో కీలక పాత్రలో నటిస్తోంది సుహానా ఖాన్. మొత్తానికి అతితక్కువ టైంలోనే ఎండార్స్‌మెంట్ డీల్స్ చేసుకుంటూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.

## ప్రభాస్ సలార్ 2

### షూటింగ్ షురూ టైం ఫిక్స్.. ఫస్ట్ షెడ్యూల్ వివరాలివే..!

ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ సలార్. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. ఇప్పటికే సలార్ పార్టు 1 గ్రాండ్‌గా విడుదలై కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇప్పుడు అభిమానుల ఫోకస్ అంతా సలార్ 2 పైనే ఉంది. షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం సలార్ 2 షూటింగ్ మే చివరి వారంలో షురూ కానుంది. రామోజీఫిలిం సిటీలో షూటింగ్ మొదలు కానుండగా.. మొదటి షెడ్యూల్ 10 రోజులపాటు కొనసాగనుందని ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఫస్ట్ పార్టు విషయంలో ప్రేక్షకుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో ప్రశాంత్ నీల్ టీం స్క్రిప్ట్‌లో మార్పులు చేశాడట. అనుకున్న షెడ్యూల్ ప్రకారం షూట్ పూర్తి చేసి 2025 డిసెంబర్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సీక్వెల్‌లో కనిపించబోయే యాక్టర్లతో సినిమా మైండ్‌బ్లోయింగ్‌గా ఉండబోతుందట. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న సలార్ 2 షూటింగ్ షురూ అవడం ఖాయమైనట్టేనని తెలియడంతో ఆనందంలో ఎగిరి గంతేస్తున్నారు అభిమానులు.





## అల్లరి నరేశ్ ఆ ఒక్కటి అడక్కులో జామీ లివర్ పాత్ర ఇదేనట..!

బాలీవుడ్ నుంచి స్టార్ కిడ్స్ టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వడం సాధారణ విషయమే. తాజాగా ఇదే జాబితాలో చేరిపోయింది పాపులర్ బాలీవుడ్ కమెడియన్ జానీలివర్ కూతురు జామీ లివర్. అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్నాడు. జాతిరత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తుంది. కాగా ఈ సినిమాలో జామీ లివర్ పోషిస్తున్న పాత్ర ఏంటనే దానిపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం జామీ లివర్ ఇందులో అల్లరి నరేశ్ సోదరిగా కనిపించబోతుందట. తన మాతృభాష అయిన తెలుగు సినిమాలో నటించే అవకాశం రావడం మరిచిపోలేని మైల్‌స్టోన్ అని ఇప్పటికే తన ఆనందాన్ని అందరితో పంచుకుంది జామీ లివర్. కాగా మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్, గ్లింప్స్ వీడియో, టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ అల్లరి నరేశ్ పెళ్లి ప్రయత్నాల నేపథ్యంలో సాగే ఈ సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో వేసవికి వినోదాన్ని పంచడం పక్కా అని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ఓ 49 సంబంధాలు చూసినా పెళ్లవక 50వ సంబంధం సెట్టవుతుందా..? లేదా ? అని నేను టెన్షన్ పడుతుంటే.. పెళ్లాం.. పిల్లలని వెక్కిరిస్తున్నావేంట్రా.. అంటూ నరేశ్ కామెడీ టచ్‌తో చేస్తున్న సీరియస్ ఫైట్ ఆసక్తిని పెంచుతోంది. మాలాంటి పెళ్లి కాని వాళ్లకు వీలైతే పెళ్లి సంబంధం చూసి పెట్టమని చెప్పండి.. పెళ్లెప్పుడు పెళ్లెప్పుడు అని దొబ్బేవాడిని లోపలేయించండి.. అంటూ కోర్టులో చీఫ్ జస్టిస్ ముందు అల్లరి నరేశ్ చెప్పే డైలాగ్స్ ఇంప్రెసివ్‌గా సాగుతున్నాయి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com